క్లుప్తంగా

పట్టభద్రులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



డిచ్‌పల్లి: త్వరలో జరగనున్న ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రొఫెసర్ గోపాలం విద్యాసాగర్ కోరారు. మండలంలోని ధర్మారం(బి) గ్రామంలోగల తన స్వగృహంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిరుద్యోగులు, ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రశ్నించే గొంతుకగా కృషి చేస్తానన్నారు. ఎన్నికల్లో అర్హత గల వారందరూ తమ ఓటును వేసి తనను గెలిపించాలని కోరారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



నిజామాబాద్ రూరల్: యువకులు, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని రూరల్ ఎస్‌హెచ్‌వో ఆరీఫ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ కళాశాలలో గురువారం ఆయన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్‌హెచ్‌వో మాట్లాడుతూ.. సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత విషయాలు, ఓటీపీలు చెప్పవద్దన్నారు. కళాశాల సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గాంధీగంజ్‌ను శుభ్రంగా ఉంచాలి

- ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి
- నగరంలోని మార్కెట్ పరిశీలన



గాంధీగంజ్‌లో వ్యాపారులతో మాట్లాడుతున్న ముప్ప గంగారెడ్డి

సుభాష్‌నగర్: నగరంలోని గాంధీగంజ్‌ను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి సిబ్బందిని ఆదేశించారు. నగరంలోని గాంధీగంజ్‌లో కూరగాయల రిటైల్ మార్కెట్‌ను గురువారం ఆయన సందర్శించారు. మార్కెట్ పరిసరాలను పరిశీలించి, పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం ముప్ప గంగారెడ్డి మాట్లాడుతూ.. పాత గంజ్‌లో రిటైల్ వ్యాపారులకు కేటాయించిన స్థలంలోనే కూరగాయలు విక్రయించాలని సూచించారు. గంజ్ ఆవరణలో వాహనాల అక్రమ పార్కింగ్ వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వెంటనే వాటిని తీసేయాలని తెలిపారు. త్వరలోనే గాంధీగంజ్‌లోకి కూరగాయల వీధి వ్యాపారులను తరలించే యోచనలో ఉన్నామని, అందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. ట్రాఫిక్ అంతరాయం దృష్ట్యా మార్కెట్, ట్రాఫిక్, కార్పొరేషన్, ఇతర శాఖలు సమన్వయంతో ముందుకెళ్తున్నామని పేర్కొన్నారు. పలు సమస్యలను వ్యాపారులు ఆయన దృష్టికి తీసుకు రాగా, సానుకూలంగా స్పందించారు. సిబ్బంది గురుదాస్ రెడ్డి, సెక్యూరిటీ ఇన్‌చార్జి శ్రీనివాస్, వ్యాపారులు ఉన్నారు.

నేటి చిత్రం



నగరంలోని వీక్లీమార్కెట్‌లో రోడ్డు పక్కన ఉన్న చెత్త

పేరుకుపోతున్న చెత్తాచెదారం

నగరంలోని వీక్లీమార్కెట్ ప్రధాన రోడ్డుపై చెత్తాచెదారం పేరుకుపోయింది. దీంతో దుర్వాసన రావడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



మోపాల్ చెరువులో చేప పిల్లలను వదులుతున్న నాయకులు, అధికారులు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): రాష్ట్రంలోని మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి, సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పీసీసీ డెలిగేట్ బాడ్సి శేఖర్ గౌడ్, ఎన్‌డీసీసీబీ వైస్ చైర్మన్ నల్ల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని రైతు వేదికలో గురువారం మోపాల్ మండలంలోని 20 చెరువులకు సబ్సిడీపై చేప పిల్లలను పంపిణీ చేశారు. అనంతరం స్థానిక చెరువులో చేప పిల్లలను వదిలారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని 20 చెరువుల్లో 4,34,700 చేపపిల్లలు వదులుతున్నామని తెలిపారు. త్వరలో 80–100ఎంఎం పొడవైన చేప పిల్లలను వదలనున్నట్లు పేర్కొన్నారు. మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి అవసరమైన అన్నిరకాల చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందని, త్వరలోనే ప్రత్యేక ప్రణాళికలను రూపొందిస్తుందన్నారు. ఎంపీడీవో రాములు నాయక్, ఏఓ సొమ్యా, బోర్గాం శ్రీనివాస్, కస్ప శ్రీనివాస్, పల్లికొండ రమేష్, రాములు, లక్ష్మీ, మధుసూదన్‌రెడ్డి, గంగపుత్రులు పాల్గొన్నారు.

ధన్వంతరికి ప్రత్యేక పూజలు



నిజామాబాద్‌నాగారం: నగరంలోని చాత్తద వైష్ణవ సంఘంలో గురువారం పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధన్వంతరీ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు పులగం మోహన్, ఉపాధ్యక్షులు రవివర్మ, జాయింట్ సెక్రటరీ రాములు, పురుషోత్తం, మండల అధ్యక్షులు సత్యనారాయణ, ప్రతినిధులు శ్రీనివాస్‌రెడ్డి, వేణు మాధవరెడ్డి, మహిపాల్‌రెడ్డి, రమేష్, రాజన్న, ప్రవీణ్‌కుమార్, మురళి, నాగేష్, నర్సయ్య పాల్గొన్నారు.

నియామకం



నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్‌లో గురువారం జేసీఐ ఇండియా జోన్–12లో నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. ఇందులో జిల్లాకు చెందిన జేసీఐ పూర్వ అధ్యక్షుడు జిలకార్ నయన్‌ను వారోత్సవాల, గ్రీటింగ్స్ కోఆర్డినేటర్‌గా స్థానం కల్పించారు. ఈమేరకు జోన్ అధ్యక్షుడు పుటుకేరు చతుర్వేది ఆయనకు నియామకపత్రం అందజేశారు. జేసీఐ ప్రతినిధులు సునీల్ కుమార్, శిరీష్ దండు, వేణుగోపాల్, దిలీప్, సంకేత్, జయంత్ శెట్టి పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న తుకారాం రాథోడ్

డిచ్‌పల్లి: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని అప్పుడే వ్యాధులు రాకుండా ఉంటాయని జిల్లా మలేరియా అధికారి తుకారాం రాథోడ్ సూచించారు. మండలంలోని సుద్దపల్లి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో గురువారం జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన దోమలతో కలిగే వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చేతులను శుభ్రంగా కడుక్కునే పద్ధతులను వివరించారు. విద్యార్థులు అనారోగ్యంతో బాధపడితే వెంటనే దగ్గర్లోని ఆస్పత్రికి తీసుకెళ్లాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. స్థానిక వైద్యాధికారి సుశాంత్రెడ్డి, ఆరోగ్య విస్తీర్ణాధికారి శంకర్, ఆరోగ్య పర్యవేక్షకులు అక్బర్‌ఆలీ, వెంకట్‌రెడ్డి, గంగుబాయి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సన్మానాలు..

నూతన డీఈవోకు సన్మానం



నిజామాబాద్ అర్బన్: నగరంలో ఇటీవల డీఈవోగా బాధ్యతలు స్వీకరించిన అశోక్‌ను గురువారం పలు ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాల సభ్యులు కలిసి సన్మానించారు. బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్, ప్రతినిధులు రవికుమార్, మోహన్, రమేష్, శ్రీనివాస్, విజయ్ కుమార్, రమణస్వామి,బాబు, లింబయ్య, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామచంద్ర గైక్వాడ్, భూషణ్, నాయకులు నాంది సుశీల్ కుమార్, మోతే సాయన్న, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఇందూర్ విభాగ్ ప్రముఖ్ నరేష్, రాజు సాగర్, శశి కుమార్, శివ పాల్గొన్నారు.

వీసీ యాదగిరిరావుకు..



తెయూ(డిచ్పల్లి): తెలంగాణ యూనివర్సిటీ నూతన వీసీ యాదగిరిరావును గురువారం సారంగాపూర్ వర్సిటీ బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ సాయిలు, అధ్యాపకులు సన్మానించారు. కోఆర్డినేటర్ శ్రీనివాస్, అధ్యాపకులు కరుణాకర్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ రవీందర్, సువర్చల, శ్రీకాంత్, హరిత ఉన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు..



నిజామాబాద్‌సిటీ: నగర మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్‌ను గురువారం కాంగ్రెస్ కార్పొరేటర్లు కలిసి సన్మానించారు. కులగణన, కాలనీ అభివృద్ధిపై కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. కార్పొరేటర్లు అరుణ్, సురేందర్, హరూన్‌ఖాన్, లలితగంగాధర్, నూరి, మహమ్మద్‌ఖుద్దుస్, రాయ్‌సింగ్ ఉన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు..



ఖలీల్‌వాడి: నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఇటీవల నియమితులైన, న్యాయవాది నరేందర్‌ను గురువారం నిజామాబాద్ బార్ అసోసియేషన్ ప్రతినిధులు సన్మానించారు.బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్‌గౌడ్, సభ్యులు రాజ్‌కుమార్ సుబేదార్, పిల్లి శ్రీకాంత్, నారాయణదాసు, పరుచూరి శ్రీధర్, నారాయణ, పులి జైపాల్, ఆర్ఎస్ఎల్ గౌడ్, కేశవులు, సుదర్శన్ రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

ఎండీఎం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నిజామాబాద్ సిటీ: మధ్యాహ్న భోజన (ఎండీఎం) పథకం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డీఈవో అశోక్‌ను గురువారం ఏఐటీయూసీ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఓమయ్య కోరారు. ఈమేరకు నగరంలోని డీఈవో కార్యాలయంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం, ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సమస్యలపై వినతిపత్రం అందజేశారు. నాయకులు చక్రపాణి తదితరులు ఉన్నారు.

ప్రజా ఉద్యమాలను బలోపేతం చేద్దాం

నిజామాబాద్ సిటీ: అమరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యోమాలను బలోపేతం చేద్దామని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు వనమాల కృష్ణ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని కోటగల్లి ఎన్ఆర్‌భవన్‌లో గురువారం అమరవీరుల సంస్మరణసభ నిర్వహించారు. తెలంగాణ సాయుధ పోరాటం, గోదావరి లోయ పోరాటాలు, నిజం నిరంకుషత్వంపై జరిగిన పోరాటాల్లో కమ్యూనిష్టుల పాత్ర మరువలేనిదన్నారు. నాయకులు సాయన్న, ముష్క సుధాకర్, ఆల్గోట్ రవీందర్, కిషన్, మురళి, సంధ్యారాణి, గణేష్, నారాయణ, లలిత, లక్ష్మీ, సాయిబాబా, సుమలత, అమూల్య పాల్గొన్నారు.

మోపాల్‌లో..

మోపాల్: మండలకేంద్రంలో గురువారం సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యుడు సాయాగౌడ్ మాట్లాడుతూ.. ప్రజా ఉద్యమంలో ఎందరో తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని, వారి అడుగుజాడల్లో నడిచినప్పుడే వారికి నిజమైన నివాళి అని అన్నారు. గంగమల్లు, మహేష్, నారాయణ, గంగాధర్, సాయిలు, గంగారాం, శేఖర్, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

రోగి బంధువుపై దాడికి యత్నం

నిజామాబాద్‌నాగారం: చికిత్స కోసం ఆస్పత్రికి వచ్చిన రోగి బంధువుపై ఓ ఆస్పత్రి యాజమాన్యం దాడికి యత్నించిన ఘటన నగరంలోని ద్వారకానగర్‌లో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. నగరంలోని గౌతంనగర్‌కు చెందిన సుధీర్ తన కుటుంబ సభ్యులను ఆస్పత్రిలో చూయించేందుకు ఓ ఆస్పత్రికి వచ్చాడు. వైద్యుడు రోగి ఫైల్ పడేయడంతోపాటు తనపై యాజమాన్యం దురుసుగా ప్రవర్తించిందని, బాధితుడు సుధీర్ పేర్కొన్నాడు. ఆస్పత్రికి వచ్చే రోగులకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశాడు.

శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

నిజామాబాద్ సిటీ: ఈనెల 20న నిర్వహించనున్న సేవాదల్ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు సంతోష్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఉత్సవాల గురించి వివరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాజిద్ పాషా, వైశాక్షి సంతోష్, వెంకటేష్, సంపత్, అప్సర్, దిలీప్ రాజు, మధు శ్రీనివాస్, లింగన్న, ప్రభుదాస్, రంజిత్, సతీష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

ఖలీల్ వాడి: నగరంలోని గిరిరాజ్ కాలేజీకి బస్సు సౌకర్యం కల్పించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ నాయకులు కోరారు. ఈమేరకు వారు గురువారం ఆర్టీసీ ఆర్ఎం జానీరెడ్డికి వినతిపత్రం అందించారు. ఆర్ఎం సానుకూలంగా స్పందించి రవాణా సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు దీపిక, జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్, కమిటీ సభ్యులు దినేష్, చక్రీ, సుజిత్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

క్రీడాపోటీలకు విచ్చేయండి



నిజామాబాద్‌అర్బన్/నిజామాబాద్ సిటీ: నాగారంలో ఈనెల 10, 11 తేదీల్లో నిర్వహించే క్రీడాపోటీలకు రావాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌ను గురువారం పోటీల నిర్వాహకుడు కైసర్ ఆహ్వానించారు. అలాగే నగర మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. పలు డివిజన్ల సమస్యలను, కైసర్ అకాడమీ గురించి కమిషనర్‌కు తెలిపారు.

ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించండి

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి రైల్వేస్టేషన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు వాసరి సాయినాథ్ కోరారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్టేషన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేకపోవడంతో ప్రజలు పట్టాలు దాటుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి బ్రిడ్జి వేయాలని లేదంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

చెకుముకి సైన్స్ పరీక్షలు ప్రారంభం

సుభాష్‌నగర్/సిరికొండ: జిల్లాలోని అన్ని పాఠశాలల్లో గురువారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. పాఠశాల స్థాయిలో ప్రతిభ చూపిన 8, 9, 10వ తరగతి విద్యార్థులకు 21న మండలస్థాయిలో పరీక్షలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

స్కౌట్స్ గైడ్స్ వ్యవస్థాపక దినోత్సవం

సిరికొండ: మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో గురువారం స్కౌట్స్ గైడ్స్ వ్యవస్థాపక దినోత్సవం నిర్వహించారు. స్కౌట్స్ గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి సాల్మన్ స్కౌట్స్ గైడ్స్ జెండాను ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ నర్సయ్య, కెప్టెన్ వనిత పాల్గొన్నారు.

గీతాశ్లోక పఠన పోటీలు

నిజామాబాద్ రూరల్: నగరంలోని వీఎస్ఆర్ పాఠశాల ప్రాంగణంలో గురువారం బాలాజీ సత్సంగం ఆధ్వర్యంలో విద్యార్థులకు గీతాశ్లోక పఠన పోటీలు నిర్వహించారు. ధార్మిక వేత్త కృష్ణకుమార్ గుప్తా, చంద్రశేఖరశర్మ, ప్రసన్న, విజయలక్ష్మీ ఉన్నారు.

వడ్డీ వ్యాపారులను శిక్షించాలి

నిజామాబాద్‌నాగారం: అడ్డగోలుగా వడ్డీలు వసూలు చేస్తూ కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్న వడ్డీ వ్యాపారులను కఠినంగా శిక్షించాలని ఆర్యవైశ్య సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు గురువారం ఆర్యవైశ్య సంఘం బాధితురాలి ఇంటికి వెళ్లి మద్దతు ప్రకటించారు. వడ్డీ వ్యాపారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

బాధ్యతల స్వీకరణ

ఖలీల్ వాడి: నగరంలోని నార్త్ సీఐ కార్యాలయంలో సీఐగా శ్రీనివాస్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన సీఐ సతీష్‌ను డీఐజీ ఆఫీస్‌కు ఆటాచ్ చేశారు. సీఐ శ్రీనివాస్‌కు ఐదో టౌన్ ఎస్సై గంగాధర్, సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేశారు.

విద్యార్థులకు అభినందన

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలకేంద్రంలోని ప్రెసిడెన్సీ పాఠశాల విద్యార్థులు అన్నం సాత్విక్ రెడ్డి, ఆర్ భవిక్ సెపక్ తక్రా సబ్ జూనియర్ బాలుర విభాగంలో రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా గురువారం విద్యార్థులను పాఠశాల చైర్మన్ శమంతారెడ్డి, ప్రిన్సిపాల్ పవన్‌కుమార్ అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

డిచ్‌పల్లి: మండలంలోని సుద్దులం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు మెండే రమేష్ గురువారం తెలిపారు. ఎంపికైన విద్యార్థులు భావన, రిషికా రెడ్డి, వినీత, హర్షిత్ రాంరెడ్డిలను హెచ్ఎం గంగారాం, ఉపాధ్యాయులు అభినందించారు.

నిజామాబాద్‌నాగారం: నగరంలోని కాకతీయ ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థులు ఎస్‌జీఎఫ్ అండర్–14 రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ టోర్నీకి ఎంపికయ్యారు. విద్యార్థులు అవిష్, రితిక, సాయిశ్రీలను గురువారం ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ అభినందించారు.

రాష్ట్రస్థాయి బహుమతి

మోపాల్: మండలంలోని సిర్‌పూర్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఇటీవ తెలంగాణ సారస్వత పరిషత్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వచన కవితా రచన పోటీల్లో మేఘన ప్రథమ బహుమతి అందుకుందని హెచ్ఎం సత్యనారాయణ తెలిపారు. ఈమేరకు గురువారం విద్యార్థినిని హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

సెల్‌ఫోన్ అందజేత

సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామానికి చెందిన సంతోష్ తన ఫోన్‌ను గతంలో పోగొట్టుకోగా, పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ చేపట్టి ఫోన్‌ను రికవరీ చేశారు. బాధితుడికి గురువారం స్టేషన్‌లో ఫోన్‌ను ఎస్సై రామ్ అందించారు. కానిస్టేబుల్ రాకేష్ ఉన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	200
	(కిలోకు)	లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,600	వెండి(కిలో)	96,000
22 క్యారెట్స్	73,445	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	30	గాజరుగడ్డ	50	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	40	60
జీరకాయ	40	60	దోసకాయ	30	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	35	60
జిర్నిసుకాయ	90	120	గోబిగడ్డ	30	60
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	90
వంకాయ	50	75	బీట్‌రూట్	50	90
పాలకూర	30	50	కరివేపాకు	40	70
మెంతికూర	60	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	50	80	గోరుచిక్కుడు	50	80
పుదీనా	100	150	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1: అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -10.35; లక్కీ భాస్కర్(తెలుగు)-1.30; క(తెలుగు)- 4.30 10.30; జితేందర్‌రెడ్డి(తెలుగు)- 7.30
- స్క్రీన్-3: అమరన్ -10.20, 4.20, 10.35; అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -1.30; లక్కీ భాస్కర్(తెలుగు)-7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1: అమరన్ -12.00,6.45, 10.15; క(తెలుగు)-3.30
- స్క్రీన్-2: అమరన్(తెలుగు)-10.00; అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -1.30; లక్కీ భాస్కర్ -4.15,7.30,10.45
- స్క్రీన్-3: సింగం అగైన్ (హిందీ)-10.50; భూల్ భులయ్యా (హిందీ)-2.00; అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -5.00; జితేందర్‌రెడ్డి(తెలుగు)-7.45; క(తెలుగు)-10.45
- స్క్రీన్-4: భూల్ భులయ్యా (హిందీ)=10.00 7.05 - వంచన(తెలుగు)-1.25; బ్లడీ బెగ్గర్(తెలుగు)-4.05; సింగం అగైన్(హిందీ)-10.30

లలితామహల్	దేవర పార్ట్-1 (తెలుగు)
దేవి	లక్కీ భాస్కర్ (తెలుగు)
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	క (తెలుగు)







